పాలనలో పారదర్శకతకు నిదర్శనం 'జగనన్న సురక్ష'

- జగనన్న సురక్ష శిబిరాల్లో సమస్యలు విన్నవించిన ప్రజలు
- పాల్గొన్న ఎమ్మెల్యే కోన రఘుపతి, ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు



దుండివారిపాలెం సభలో మహిళకు సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

పిట్టలవానిపాలెం: పాలనలో పారదర్శకతకు నిదర్శనమే జగనన్న సురక్ష కార్యక్రమం అని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండలంలోని భవనంవారిపాలెం, పిట్టలవానిపాలెం గ్రామ సచివాలయాల్లో శనివారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. భవనంవారిపాలెం శిబిరంలో ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొన్నారు. ఇప్పటి వరకు జగనన్న సురక్ష కార్యక్రమంలో అత్యధిక సేవలు అందిస్తున్న విభాగంలో రాష్ట్ర స్థాయిలోనే మూడవ స్థానంలో భవనంవారిపాలెం గ్రామ సచివాలయం నిలిచిందని ఆయన తెలిపారు. ఇందుకు కృషిచేసిన ఎంపీడీఓ మారుతీ శేషమాంబన, తహసీల్దారు కవిత, వలంటీర్, సచివాలయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే కోన రఘుపతి తొలుత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలు యేట్ర అశ్విని రెడ్డి, బాపట్ల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఉయ్యూరి లీలాశ్రీనివాసరెడ్డి, ఎంపీపీ షేక్ బాజి, వైస్ ఎంపీపీలు చేబ్రోలు కృపానందం, దెందుకూరి సీతారామరాజు, జెడ్పీటీసీ మాజీ సభ్యులు చిరసాని నారపరెడ్డి, ఎంపీటీసీ డి.సింధు, కోటిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు బొలగాని అరుణకుమారి, మోదుగుల శివనాగేశ్వరి, అధికారులు పాల్గొన్నారు.

తొలిరోజు 636 సర్టిఫికెట్ల అందజేత

కర్లపాలెం: దుండివారిపాలెంలో జగనన్న సురక్ష శిబిరానికి ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్య అతిథిగా విచ్చేసి లబ్ధిదారులకు సర్టిఫికెట్స్ అందజేశారు. 245 మందికి పలు రకాల ధృవీకరణ పత్రాలు అందజేశారు. డీపీవో దాసరి రాంబాబు పర్యవేక్షణలో చింతాయపాలెం సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, ఏఎంసీ చైర్మన్ సీతారామిరెడ్డి 391మందికి ధృవీకరణ పత్రాలు అందజేశారు. దుండివారిపాలెంలో 63, చింతాయపాలెంలో 74 ఆధార్ సవరణ, మొబైల్ నంబర్ అనుసంధానం కార్యక్రమాలు చేశారు. సర్పంచ్‌లు కె.శ్రీనివాసరావు, గోవిందమ్మ, ఎంపీటీసీలు అక్కల వాణి, రాతంశెట్టి లక్ష్మణరావు, ఈవోపీఆర్డీ ఎ.ఎలీషా బాబు, హౌసింగ్ ఏఈ అన్వర్ బాషా, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ధూళిపూడిలో..

నగరం: మండలంలోని ధూళిపూడిలో జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు పాల్గొని, ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, జెడ్పీటీసీ మాన్యం నాగమణి, తహసీల్దారు ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో చక్రపాణిప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

రేపల్లె: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని అరవపల్లి, బేతపూడి-1 గ్రామాలలో శిబిరాలు నిర్వహించారు. ఆయా గ్రామ సభలలో ఆర్డీవో జగన్నాథం పార్థసారథి, తహసీల్దార్ డి.మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, ఎంపీడీవో శివపార్వతి ప్రజా ప్రతినిధులతో కలసి ప్రజల ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్‌లు బాబూనాంచారయ్య, పద్మ, ఎంపీటీసీలు పరుచూరి సరిత, ఎ.సతీష్‌బాబు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష భవిష్యత్తుకి భరోసా

బాపట్ల అర్బన్: ఈతేరు, పూండ్ల సచివాలయాల్లో జగనన్న సురక్ష క్యాంపులు శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొన్నారు. బాపట్ల ఎంపీడీవో ఎ.రాధాకృష్ణ మాట్లాడుతూ ఈతేరు క్యాంపులో 492, పూండ్ల క్యాంపులో 804 మంది దరఖాస్తులు చేసుకోగా 804 మందికి సర్టిఫికెట్లు అందజేశామని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్షను రూపు మాపాలి

నల్లమోతువారిపాలెం(కర్లపాలెం): కుల వివక్షతను రూపు మాపాలని నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ సభ్యుడు తాండ్ర వెంకట సాంబశివరావు పేర్కొన్నారు. నల్లమోతువారిపాలెంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం కుల వివక్షతపై అవగాహన సదస్సు జరిగింది. తహసీల్దార్ కేశవ నారాయణరావు, ఈవోపీఆర్డీ ఎలీషాబాబు, ఏపీఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొల్లిమర్లకు పలువురి నివాళి

బాపట్ల: బాపట్ల అర్బన్ బ్యాంకు చైర్మన్, న్యాయవాది కొల్లిమర్ల సత్యనారాయణ మృతదేహానికి ఎమ్మెల్యే కోన రఘుపతి నివాళి అర్పించారు. పట్టణంలోని విజయలక్ష్మీపురంలోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. చీఫ్ విప్ డాక్టరు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, బార్ కౌన్సిల్ చైర్మన్ రామారావు, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు నివాళులర్పించారు.

ఆధార్ సర్వీస్ సెంటర్లు ప్రారంభం

చుండూరు(భట్టిప్రోలు): 'జగనన్న సురక్ష' క్యాంపులు చుండూరు మండలం అంబేడ్కర్ నగర్, మున్నంగివారిపాలెం గ్రామాల్లో శనివారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఆధార్ సర్వీస్ సెంటర్లను ప్రారంభించారు. తహసీల్దారు బి.కనకదుర్గ, ఎంపీడీవో టి.సుగుణమ్మ, ఈవోపీఆర్డీ వి.విజయలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ వీరారెడ్డి, ఎంపీపీ జాలాది రూబెన్, ప్రత్యేక అధికారి జెన్నమ్మ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యం



కరపత్రాన్ని అందజేస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

కొల్లూరు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలిస్తున్నారని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. శనివారం ఈపూరులో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. గ్రామంలో అంతర్గత రహదారులు వేసి, డ్రెయినేజ్ సమస్యలను తక్షణం పరిష్కరిస్తామని ప్రజలకు తెలిపారు. ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జెడ్పీటీసీ చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ పడమట వెంకటలక్ష్మి, అమిరిశెట్టి శ్రీధర్, వేమూరు ఏఎంసీ చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, గాజుల్లంక సొసైటీ బ్యాంక్ చైర్మన్ తూము నాగేశ్వరరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి అయిల సుబ్బారావు పాల్గొన్నారు.

సంక్షిప్తం

శాకంబరిగా వాసవిదేవి

భట్టిప్రోలు: భట్టిప్రోలులోని వాసవి అమ్మవారి ఆలయంలో శనివారం వాసవి, పార్వతీ అమ్మవార్ల మూలవిరాట్‌లకు 100 కిలోల కూరగాయలతో శాకంబరి దేవిగా అలంకరించారు. కుంకుమార్చన నిర్వహించారు. దేవస్థాన కమిటీ అధ్యక్షుడు తూనుగుంట్ల సాయిబాబా పర్యవేక్షించారు.

విద్యుత్ లేన్ల ఏర్పాటుకు భూమి పూజ

పిట్టలవానిపాలెం: మండలంలోని భవనంవారిపాలెం, చోడిపాలెం, నదిముల్లాయపాలెం, పిట్టువారిపాలెం, రెడ్డిపాలెం గ్రామాలకు నిరంతర విద్యుత్ విద్యుత్ సరఫరాకు నూతన లేన్లను వేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈ పనులకు సంబంధించి భవనంవారిపాలెంలో ఎమ్మెల్యే కోన రఘుపతి శనివారం భూమి పూజ చేశారు. రూ.3 కోట్లతో నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

రేపల్లె రూరల్: పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ సురేంద్రనాథ్, ఏబీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవిచంద్రకుమార్, ఉల్లిపాలెం జడ్పీ హైస్కూలు హెచ్ఎం నల్లూరి స్వర్ణలత, హిందీ టీచర్ ఆకుల శివనాగజ్యోతిలను సన్మానించారు. ఐఐటీ-జేఈఈలో 28వ ర్యాంక్ సాధించిన ఐనంపూడి హర్షితను సత్కరించారు. ముగ్గురు విద్యార్థులకు సైకిళ్లను, ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ.1.5లక్షల ఉపకార వేతనాలను అందజేశారు. ఎ.నాగలక్ష్మికి కుట్టుమిషన్‌ను అందజేశారు. పట్టణ సీఐ నజీర్‌బేగ్, ఎంసీఏ అధ్యక్షుడు రత్నాకరబాబు, ఐఎంఏ అధ్యక్షుడు ఎన్‌బీ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం

వెల్లటూరు(భట్టిప్రోలు): డాక్టర్స్ డే సందర్భంగా వెల్లటూరులో సేవలందిస్తున్న వైద్యులు అమర్లపూడి రమేష్‌ను వాసవి క్లబ్ నిర్వాహకులు శనివారం సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు నాగళ్ళ అంజనేయులు, సభ్యులు పాల్గొన్నారు. భట్టిప్రోలుకు చెందిన వైద్య విద్వాన్ డాక్టర్ దీవి వెంకట నాగ శేషాచార్యులు, డాక్టర్ దీవి కృష్ణ ప్రసాద్‌లను విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. భట్టిప్రోలు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులు కొన్నిపాటి రోజా, మానేపల్లి లక్ష్మి ప్రణతి, ఆర్ఎంపీ తిరువీధుల ఆంజనేయులును సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు బూర్లె సుబ్బారావు పాల్గొన్నారు.

నాటుసారా విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

చెరుకుపల్లి: గూడవల్లి గ్రామంలో నాటు సారా విక్రయిస్తున్న ఎ.కమలను అదుపులోకి తీసుకుని, రెండు లీటర్లు నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు నగరం సెబ్ సీఐ దేవర శ్రీనివాసరావు శనివారం తెలిపారు. నిదితురాలిపై కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరచినట్లు చెప్పారు.

అమర జవాన్ అబ్దుల్ హమీద్‌కు ఘన నివాళి

బాపట్ల : భారత్-పాకిస్తాన్ యుద్ధంలో అమరుడైన భారత సైనికుడు అబ్దుల్ హమీద్ 90వ జయంతి పట్టణంలోని అబ్దుల్ కలాం ఫౌండేషన్ కార్యాలయంలో శనివారం జరిగింది. ఆయన చిత్రపటానికి ఫౌండేషన్ చైర్మన్ పఠాన్ రాజేష్ నివాళులర్పించారు. ఖలీల్ హాజరత్, షేక్ దిలీప్, రఫీ, తాజుద్దీన్, మొగల్ ఇలాహీ, సూరజ్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.